# నిజామాబాద్ | కామారెడ్డి వార్త



## ముురిపిస్తున్న మైలారం ప్రకృతి వనం




**నస్రుల్లాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త**

నస్రుల్లాబాద్ పరిధిలోని మైలారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పకృతి వనం ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రజలు సైతం వనాలలో సేద తీరుతున్నారు. ఇందు భాగంగా నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ సర్పంచ్ యశోద మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం మండలంలో ఆదర్శంగా నిలుస్తుంది. రకరకాల మొక్కలు పెంచారు. గ్రామ శివారులోని రాజరాజేశ్వరాలయం మందిరం గుట్ట కింద గ్రామ పంచాయతీ వారు పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. రహదారి ప్రయాణికులకు గ్రామస్తులకు యువకులకు విశ్రాంతికి ఆకర్షంగా ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు.

## 30 పడకల ఆసుపత్రి మంజూరు

**పిట్లం ప్రభాతవార్త**



పిట్లం మండల కేంద్రానికి 30 పడకల ఆస్పత్రి మంజూరు అయిందని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే తెలిపారు. సోమవారం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే హనుమంత్ షిండే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిట్లం మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. డిసెంబర్ నెల మూడో తేదీన మంత్రి హరీష్ రావుచే పనులను ప్రారంభిస్తున్నట్లు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

## ఆర్అండ్బి రోడ్డు పనుల పరిశీలన

**నస్రుల్లాబాద్, ప్రభాతవార్త**



నసురుల్లాబాద్ పరిధిలోని బొమ్మందేవ్పల్లి గ్రామంలో సోమవారం ఆర్అండ్బి రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా జిల్లా కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ మజీద్, రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బొమ్మన్ దేవ్ పల్లి గ్రామస్తులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రూ.658.91 కోట్లతో అభివృద్ధి

- గడచిన ఎనిమిదేళ్లలో మూడింతల ఎక్కువ నిధులు ఖర్చు చేశాం
- అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం
- ప్రగతి పనులకు నిధుల కొరత లేదు
- సమీక్షలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి






**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త, నవంబర్ 28 :**

జిల్లాతోపాటు నిజామాబాద్ నగర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులను వెచ్చిస్తోందని రాష్ట్ర రోడ్లు-భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. గత యాభై ఏళ్లలో మంజూరైన నిధులకంటే, గడచిన ఎనిమిదేళ్లలో మూడింతల ఎక్కువ నిధులు ఖర్చు చేశామని మంత్రి వివరించారు. నిజామాబాద్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మేయర్ నీతూ కిరణ్, కలెక్టర్ సి.నారాయణరెడ్డిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పురోగతిలో ఉన్న ఆయా పనుల ప్రగతిని, చేపట్టాల్సిన పనులకు స్థల సేకరణ, బిల్లుల చెల్లింపుల పరిస్థితి, నిధుల లభ్యత తదితర వాటి గురించి ఒక్కో అంశం వారీగా మంత్రి వేముల క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. రెండు నెలల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పనుల పరిశీలన కోసం నిజామాబాద్ నగర పర్యటనకు హాజరుకానున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం పర్యటనకు ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని, పనులను వేగవంతంగా జరిపిస్తూ, నిరంతరం పర్యవేక్షించాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రగతి పనులకు నిధుల కొరత లేదని, పనులు జరిపించిన వెంటనే నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ యార్డులు, వైకుంఠధామాలు, మినీ ట్యాంక్ బండ్, పట్టణ ప్రగతి కింద చేపడుతున్న పనులు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు సంబంధించిన పనులు, దోబీఘాట్లు తదితర నిర్మాణాలను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, ఆర్మూర్, బోధన్, భీంగల్ మున్సిపల్ పట్టణాల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పైనా మంత్రి అధికారులతో సమీక్షించారు. నిర్ణీత సమయంలోగా నాణ్యతతో పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్ల వ్యవధిలో ఒక్క నిజామాబాద్ నగరానికే అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ. 936.69 కోట్ల మంజూరీ తెలిపిందన్నారు. ఇందులో రూ. 884 కోట్ల నిధులకు సాంకేతిక అనుమతి లభించగా, ఇప్పటికే 658.91 కోట్ల రూపాయలను వివిధ పనుల కోసం ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. టీయూఎఫ్ఐడీసీ కింద రూ.190 కోట్లు, ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి రూ. 170.82 కోట్లు, పట్టణ ప్రగతి కింద రూ. 76.05 కోట్లు, మిషన్ భగీరథ పనుల కోసం రూ. 116 కోట్లు, 14వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 75.37 కోట్ల నిధులను ఖర్చు చేశామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నిజామాబాద్ నగరానికి రూ.100 కోట్లను మంజూరు చేశారని మంత్రి వెల్లడించారు. అభివృద్ధి పనులకు మరో రూ. 50 కోట్ల నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖను ఆదేశించారని, వెంటనే ఆ నిధులు కూడా అందు బాటులోకి రానున్నాయని అన్నారు. నిజామాబాద్ నగరం అంటే ప్రత్యేక అభిమానం ఉండడం వల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తాము అడగకముందే నిజామాబాద్ నగర ప్రగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారని, అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కేటాయి ంచేందుకు సంసిద్ధత తెలిపారని అన్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు నిజామాబాద్ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు శాయ శక్తులా కృషి చేస్తామన్నారు. అన్ని అధునాతన వసతులతో ఆడిటోరి యం, స్పోర్ట్స్ స్టేడియం, వెజ్, నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు నాలుగు, తిలక్ గార్డెన్ ఉద్యానవనం సుందరీకరణ, వైకుంఠ ధామాలు, హజ్ బిల్డింగ్ తదితర అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామని, నిజామాబాద్ నగరాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ

**డిచ్పల్లి ప్రభాతవార్త 28నవంబర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో 9, 10, 11 వ తేదీల్లో జగిత్యాలలో జరగబోయే రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ కన్వీనర్ మనోజ్, సంఘటన మంత్రి నైతం మహేష్, ఇందూర్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, ఇందూర్ జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ ప్రమోద్, విద్యార్థి నాయకులు సాయి, జయంత్, విష్ణు, ప్రసాద్, చక్రి, యామిని, శ్రావ్య, పూజ, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్.పి.ఆర్.డి.అఖిల భారత మహాసభలకు తరలిరావాలి

### జిల్లా అధ్యక్షురాలు కవితారెడ్డి




**బోధన్, నవంబర్28 ప్రభాతవార్త :**

ఎన్.పి.ఆర్.డి. అఖిల భారత మహాసభలకు వికలాంగులు పెద్ద ఎత్తున తరలి రావాలని జిల్లా అధ్యక్షురాలు కవితారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బోధన్ పట్టణంలో విలేకరుల సమావేశంలో కవితా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మహాసభలకు మొదటి సారిగా వేదికైందని పేర్కొన్నారు. డిసెంబర్ 26నుండి28 వరకు 3వ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు 500 మంది ప్రతినిధులు హజరవుతారని, డిసెంబర్ 26న 3000 మందితో బహిరంగ సభ ఉంటుందని అన్నారు. మహాసభలలో విక లాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు అన్ని జిల్లా, మండలాల నుండి వికలాంగులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గైని రాములు, కార్యదర్శులు నజీర్, సాయిలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**బిచ్కుంద, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని భూమి ఫౌండేషన్ సభ్యుడు పిట్ల సాయిలు వివాహానికి జుక్కల్ శాసనసభ్యులు హనుమాన్ షిండే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ నాల్చర్ రాజు, తెరాస పార్టీ అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్, ఎంపీటీసీ చంద్రకళ రాజు, బొమ్మల లక్ష్మణ్, గంగారం గొండ, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గాను దర్శించిన నాయకులు

**బిచ్కుంద, ప్రభాతవార్త**

బిచ్కుంద కేంద్రానికి చెందిన సీనియర్ తెరాస పార్టీ నాయకుడు పాషా సెట్తో కలిసి పలువురు ముస్లిం నాయకులు అజ్మీర్ ద దర్గా సందర్శించడం జరిగింది. దర్గాలో చాదార్ సమర్పించారు మరియు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. పాషా సెట్ మాట్లాడుతూ ఆయా దర్గాలలో ప్రార్థనల భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారు కలిసి మెలిసి సోదర భావంతో ఉండాలని, భిన్నత్వంలో ఏకత్వం ఏర్పడలని మరియు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించి అధికారం చేపట్టి అన్ని వర్గాల అభివృద్ధికు తోడ్పడలని కోరారు. జుక్కల్ నియోజక వర్గం నుండి వరుసగా విజయం సాగిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే కు మంత్రి వర్గంలో చోటు కలగాలని ఆయా దర్గాల వద్ద బిచ్కుంద కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ ముస్లిం నాయకులు పాషా సెట్ , ప్రముఖ వ్యాపారి షేక్ అత్తర్ సెట్, బిస్మిల్లా హెూటల్ యజమాని ఖాజా, ఏ వన్ కిచిడి హెూటల్ యజమాని షేక్ షాదుల్ దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.




## మున్సిపల్ నూతన భవనానికి భూమి పూజ



**బాన్సువాడ, నవంబర్ 28, ప్రభాతవార్త**

మున్సిపల్ భవనానికి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్. బాన్సువాడ పట్టణంలో నూతనంగా నిర్మించబోయే రెవెన్యూ అధికారి రెవెన్యూ అధికారి కార్యాలయాలకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కామారెడ్డి జిల్లా రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ఆర్డీఓ రాజా గౌడ్, ఎంఆర్వో గంగాధర్, ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆర్ ఐ అశోక్, నాయకులు యండి. దావూద్, నార్ల ఉదయ్, కౌన్సిలర్లు హకీం, వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండలంలోని జలాల్పూర్ గ్రామంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంటసాగు పై అవగాహన సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట సాగు కొరకు ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీ సన్న కారు చిన్న రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీపై మొక్కలను డ్రిప్పును అందజేస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పండించే రైతులకు అంతర్ పంటల సాగు కింద రైతులకు ప్రత్యేకంగా రాయితీని ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. బాల్కొండ మండలంలో 40 ఎకరాల సాగు కొరకు ప్రభుత్వం రాయితీని ప్రకటించగా ఇప్పటి వరకు 25 ఎకరాలకు రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది మిగిలిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. జలాల్పూర్ గ్రామ శివారులో గంగారెడ్డి అనే రైతు పండిస్తున్న ఆయిల్ ఫామ్ పంట సాగును పరిశీలించి రైతులకు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింభారెడ్డి, ఏఈఓ కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి




**డిచ్పల్లి ప్రభాత వార్త 28 నవంబర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ అద్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ కన్వీనర్ మనోజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, సమాన హక్కులను అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేర వచ్చు. లాగ్రేంజ్లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు మహేష్ గారు మరియు యూనివర్సిటీ నాయకులు నవీన్ నవీన్ ప్రమోద్, సాయి, చక్రి, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత తోరణాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

**బోధన్, ప్రభాతవార్త :**



బోధన్ పట్టణానికి త్రాగు నీరు, సాగు నీరును అందించే బెల్లాల్ చెరువు కట్ట పై ఉన్న ప్రఖ్యాత పాప నాగమ్మ దేవత మందిరానికి పట్టణ శివారు పసుపు వాగు నుండి వెళ్ళే మార్గంలో బోధన్, రాకాసిపేట్ శివారు రైతులు నూతన స్వాగత తోరణం నిర్మించారు. రైతులు ఏర్పాటు చేసిన స్వాగత తోరణాన్ని సోమవారం బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి చేతుల మీదుగా పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్ శరత్ రెడ్డి, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమజాభివృద్ధి అని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే

### టిహెచ్ఎసిసి కార్యక్రమంలో కొనియాడిన న్యాయవాదులు

**బాన్సువాడ, నవంబర్ 28, ప్రభాతవార్త**

విద్యతోనే సమాజాభివృద్ధి అని చాటిచెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొని ఆడిన సోమవారం ఏఎస్ఆర్ అధ్యక్షుడు అయ్యల సంతోష్ తెలి పారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ అయ్యల సంతోష్ మాట్లాడుతూ విద్య అభి.వృద్ధి చెం దితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని చాటి చెప్పిన మహ నీయుడు జ్యోతి రావు పూలే. గౌరవ ప్రదమైన జీవనం అందరికీ సిద్ధించాలని ఆశించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, శూద్రవర్ణ ప్రజల అభ్యున్నతి విద్యతోనే సాధ్యపడుతుందని జ్యోతిరావు పూలే దంపతులు గట్టిగా నమ్మి ఆ వర్ణ ప్రజలను చేరదీసి చదువు అభ్యసించేలా చైతన్యం తెచ్చారని పూలే దంపతుల కృషిని వక్తలు కొనియాడారు. అసమానతలు పుట్టిన చోట నుంచే ఉద్యమాలు పుట్టుకొచ్చాయని, అలాంటి అసమానతలను తొలగించడానికి జ్యోతిరావు పూలే దంపతులు చేసిన పోరాటాన్ని వక్తలు కొనియాడారు. విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు వ్యాయామం తప్పనిసరి



**గాంధారి, ప్రభాతవార్త**

మండలంలోని దివ్యాంగుల పాఠశాలలో వివిధ గ్రామాలకు, చెందిన దివ్యాంగులకు డాక్టర్ అరుణ్. ఫిజియోథెరపీ నిర్వహించడం జరిగింది. ఇలాంటి క్యాంపులను పరిసర గ్రామాలలోని, దివ్యాంగులు వినియోగించుకోవాలని మండల విద్యాధికారి సేవ్ల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసార్స్ టీచర్లు పెంటయ్య, సాయన్న దివ్యాంగుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో వివిధ ఖాతాల పై సోమవారం మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ లో అమలవుతున్న వివిధ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, ఎంపీటీసీ మీనా దుర్గ బాబు, ఉపసర్పంచ్ లతా సుధాకర్, పోస్టల్ సిబ్బంది,సెక్రెటరీ సౌజన్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్ప్ డెస్క్




**డిచ్పల్లి ప్రభాతవార్త 28నవంబర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా హెల్ప్ డెస్క్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గడిపల్లి ప్రమోద్, నాయకులు నవీన్ సాయి కృష్ణ , ప్రసాద్, సాయి, చక్రి అభిలాష్ పాల్గొన్నారు.

## గ్రామదేవతలను ప్రతిష్టించిన ఎనబుర గ్రామస్తులు

**మద్నూర్, ప్రభాతవార్త**

మద్నూర్ మండలంలోని ఎనబుర గ్రామస్తులు తమ గ్రామ దేవతలైన పోచమ్మ, లక్ష్మమ్మ, ఉరడమ్మా దేవతల గుడులను నిర్మించి అలాగే కొత్త విగ్రహాలను తెచ్చి గ్రామ ప్రజలు అందరూ కలిసి తమ సొంత ఖర్చులతో విగ్రహం ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు ఎంతో ఘనంగా జరిగాయి. మొదటిరోజు పందిరి వేయుట, పూజలు, హోమం వంటి కార్యక్రమాలు జరిగాయి. రెండవ రోజు అభిషేకం, విగ్రహ ప్రతిష్టాపన, బోనాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామ వీధుల గుండా భక్తులు, పెద్ద ఎత్తునమహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు, యువకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఐక్యమత్యమే మహాబలం అన్న పదానికి అనుగుణంగా ఊరి ప్రజలందరూ ఒకే మాటపై కలిసి కట్టుగా మొదట అనుకున్న మూడు నెలల కాలంలోనే గుడిలను నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన ఎంతో ఘనంగా నిర్వహించామని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీ 108 మల్లికార్జున స్వామి ఖతగావ్ మటసంస్థాన్ గారి ఆధ్వర్యంలో ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. అన్ని తానై ముందుండి నడిపించిన స్వామి గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పిల్లలు, వృద్ధులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున భక్తులు మరియు గ్రామ ప్రజలు అందరు కలిసి సంతోషంగా భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహించామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం

**నిజామాబాద్ సిటీ – ప్రభాతవార్త:**

నిజామాబాద్ నగరంలోని దేవిటాకీస్ వద్ద శివశక్తి హైడ్రాలిక్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే గణేష్ గుప్తా సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నిర్వాహకులు గాజుల మల్లేష్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

### ముదిరాజ్ సంఘాల నిర్మాణానికి రూ 1.05కోట్ల సిడిపి నిధుల మంజూరు





**నిజామాబాద్ సిటీ – ప్రభాతవార్త:**

నిజామాబాద్ నగరంలోని వెంగల్ రావ్ కాలనీలో పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే గణేష్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నగర వెంగల్ రావు కాలనిలోని పెద్దమ్మ తల్లికి 1962 నుంచి ముదిరాజ్‌లు పూజలు నిర్వహిస్తున్నారన్నారు.ఆలయం శిథిలావస్థకు చేరుకావడంతో, కొత్త గుడి నిర్మించాలని విజ్ఞప్తి వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి మేరకు రూ.50లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో టెండర్లు పూర్తి చేసుకొని, భూమి పూజ చేసుకుంటున్నామని తెలిపారు. రెండు అంతస్థులతో ఆలయం నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయనికి రోడ్డు నిర్మాణం చేస్తున్నట్టు వివరించారు. నిజామాబాద్ నగరంలో కుల, మతలకు అతీతంగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. నగరంలోని ముదిరాజ్ సంఘ భవనాల నిర్మాణం కోసం, ఒక్కో సంఘానికి రూ.7లక్షల చొప్పున 15 సంఘాలకు రూ.1.05కోట్లు సిడిపి నిధుల నుంచి మంజూరు చేసినట్టు చెప్పారు. కొత్తగా స్థలం తీసుకున్న వాళ్లకు సైతం నిధుల మంజూరు చేస్తామన్నారు. జాలిగం గోపాల్ ముదిరాజ్ ని జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినట్లు తెలిపారు. ముదిరాజ్ బిడ్డ పిడుగు రవి రాజ్ ను జిల్లా కోర్టులో పిపిగా నియమించినట్లు తెలిపారు. నగరాన్ని అధ్యాత్మిక కేంద్రంగా మార్చేందుకు ఆలయాలు నిర్మిస్తున్నమన్నారు.

హమాలి వాడి లో సంతోషి మాత, సాయి బాబా ఆలయం,కోట గల్లిలో మార్కండేయ మందిరం నిర్మిస్తున్నట్టు ప్పారు. విటలేశ్వర ఆలయం, అయ్యప్ప ఆలయాలకు శాశ్వత ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినట్టు వివరించారు. సాధ్యమైనంత త్వరలో పెద్ద మ్మ తల్లి ఆలయాన్ని నిర్మించి భక్తులకు అందుబాటులో కి తీసుకవస్తామని మాటిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు వెల్డింగ్ నారాయణ,జాలిగం గోపాల్, రవి రాజ్, కరాటే రమేష్,సిర్ప రాజు కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్, టిఆర్ఎస్ కార్పొరేటర్లు, కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్ మండల మహిళా సమాఖ్య సమావేశం

**బోధన్, నవంబర్28 ప్రభాతవార్త :**

బోధన్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మావతి ఆధ్వ ర్యంలో సోమవారం పట్టణంలోని కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘాల గురించి సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో ఏపిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ లక్ష్యం 40 కోట్లకు గాను నవంబర్ నాటికి 24కోట్ల రూపాయలు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఓటరు కార్డుదారులందరు తమ ఓటరు కార్డుకు ఆధార్ సీడింగ్, కొత్త ఓటరు నమోదును చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా జీవనోపాధి కొరకు ఒక్కరికి 40,000 రూ.చొప్పున 6గురు లబ్ధిదారులకు 2,40,000 రూపాయలను అందించారు. మండల సమాఖ్య నుండి సిఐఎఫ్ నిధులను మండలంలోని పెగడాపల్లికి 3లక్షలు, పెంటాకలాన్ సంఘానికి ఒక లక్ష రూపా యలను మంజూరు చేసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, ఖైరున్నిసా, సీసీ లు, ఎస్ఎన్ లు, ఆర్ఎం లు పాల్గొన్నారు.



# కెసిఆర్ వైఖరితో విద్య దూరం

- ◆నిజామాబాద్ కలెక్టరేట్ ముందు టిఎన్ఎస్ఎఫ్ ధర్నా
- ◆ధ్వజమెత్తిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు పర్లపల్లి రవీందర్
- ◆రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు



**నిజామాబాద్ సిటీ, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత వైఖరితో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ధ్వజమెత్తారు. పెండింగ్ లోని ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలులు మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా స్కాలర్షిప్ , రియంబర్స్మెంట్ బకాయిలు విడుదలకు నోచుకోవడం లేదని, దాదాపు రూ.3300కోట్ల నిధులు విడుదల చేయకపోవడమంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల మీద ఆధారపడి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబిసి మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. వివిధ కోర్సులను పూర్తి చేసినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉప ఎన్నికల మీదున్న శ్రద్ధ, విద్యార్థులపై లేదని మండిపడ్డారు. హర్యాన, బీహార్ రాష్ట్రాల్లోని రైతుల బాధలు కనిపిస్తున్న ముఖ్యమంత్రికి, తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల బాధలు ఎందుకు కనిపించట్లేదని ప్రశ్నించారు. నిజామాబాద్ గడ్డమీద ముఖ్యమంత్రి కూతురు కవిత ఓడిపోయిన తర్వాత, కేవలం 17 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి రాజకీయ భద్రత కల్పించిన ముఖ్యమంత్రికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవితలాంటి పేద బిడ్డలు కనిపించడం లేదానని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లల్లో పరిస్థితి దారుణంగా ఉందని, సరైన వసతులులేక, మెస్ చార్జీలు పెరగకా, పౌష్టికాహారం అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లు నరక కూపాలుగా మారాయన్నారు. పెండింగ్లోని ఫీజు రీయిఒబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయకుంటే, రాష్ట్ర వ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిజె.శివ,రాష్ట్ర కార్యదర్శి యూసుప్ బిన్ అబూద్,కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోత రాజిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి సచిన్, తెలుగు యువత నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీనివాస్ బాబు,షేక్ అల్తాఫ్, అవద్, మాస్, అవెస్, రాజు, శ్రీనివాస్, రవళి, సంధ్య, మమత, రజనీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన గడ్డం విజయకు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహా నిధి నుండి మంజూరైన రూ, 1,25,000 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ వీజీ గౌడ్ హైదరాబాద్ లో ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు ఎమ్మెల్సీ విజి గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముస్కు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, రఘు రెడ్డి పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యటన ఖరారు

**బిచ్కుంద నవంబర్ 28 ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు డిసెంబర్ మూడవ తేదీన జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలంలో 30 పడకల ఆసుపత్రి శంకుస్థాపన మార్కెట్ యార్డులో గల షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం, బిచ్కుంద మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం, మద్నూర్ మండలం నుండి కొత్తగా మండలంగా ఏర్పడిన డోంగ్లి మండలం ప్రారంభోత్సవం, మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొని డోంగ్లి లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ షిండే కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సపాయి కార్మికులకు దుపట్ల పంపిణీ



**చందూర్ ప్రభాతవార్త:**

చందూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సపాయి కార్మికులకు దుపట్లను సోమవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్లం సాయరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చందూర్ ,వర్ని స్వచ్ఛంద సంస్థలు పేద ప్రజలకు అండగా నిలబడాలని కోరారు సహకరించిన దాతలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సుబ్బారావు, ఠాకూర్, భారత్ గ్యాస్ నర్సయ్య, విట్టల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండలంలో ఓటరు నమోదు కార్యక్రమంపై స్పెషల్ క్యాం పెనింగ్ డే సందర్భంగా గాంధారి మండలంలోని మాధవపల్లి ,గాంధారి గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగినది. ఓటర్ నమో దుపై సంబంధిత అధికారులకు, ఓటర్ నమోదు కార్యక్రమం పై ఇంటింటి సర్వే చేస్తూ ఓటర్ నమోదు కార్యక్రమం లో చేయాల్సిన కార్యక్రమాలను సూచన చేయడం జరిగినది. ముఖ్యంగా నూతన ఓటర్లను నమోదు అయ్యేటట్టుగా సూచనలు చేయడం జరిగినది. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీను,వారి వెంబడ తహసిల్దార్ఎన్.గోవర్ధన్ ,డిప్యూటీ తాసిల్దార్ రవీందర్, అర్ ఐ, గాంధారి ఎంపిటిసి శ్రీను, కో ఆప్షన్ నెంబర్ ముస్తఫా, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ బిఎల్వోలు ,పాల్గొనడం జరిగింది.

## ప్రయాణికులకు అవగాహన




**ప్రభాతవార్త ఇందల్వాయి**

మండలంలోని బస్టాండ్ గల ప్రాంతంలో ప్రయాణికులకు అవగాహన కల్పించిన ఆర్టీసీ కళాబృందం బస్సు ప్రయాణం సురక్షితం ఆటో ప్రయాణం ప్రమాదకరమని ప్రజా రవాణా చైతన్య రథం పై వచ్చి దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్లుగా సురక్షిత సేవలో అందిస్తూ మీ మనసులు గెలుచుకున్న టిఎస్ ఆర్టిసి ఎండి సర్జనార్ మరియు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని ప్రజల్లో అవగాహన కల్పించిన అనంతరం ఎస్ఎం శివ రాజవ్వ మాట్లాడుతూ కళాబృందం ప్రజల్లో ఆర్టీసీ సేవలు విలువైనయని మన ఎండి సర్జిన ఆర్ గారి మరియు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ప్రజలను చైతన్యవంతులుగా చేసిన కళాబృందం వారికి మా ఆర్టీసీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ ఎస్ఎం శివరాజవ ఏఎస్ఐ బాలరాజ్ సిఎస్ యాదగిరి ఇందల్వాయి బస్టాండ్ కంట్రోలర్ దేవదాస్ ఆధ్వర్యంలో ప్రజా రవాణా చైతన్య రథం జననాట్యమండలి ఆధ్వర్యంలో కళాబృందం నిర్వహించడమైనది.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జోతిరావు పూలే వర్ధంతి



**బాన్సువాడ టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త**

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 152 వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. బాన్సువాడ బీసీ ఆఫీస్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అతను అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్.. డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్. శైలేష్ అనిల్. మంజూరు. సాయి పాల్గొన్నారు .

## మండలంలో పర్యటించిన కేంద్ర జలశక్తి అభియాన్ బృంద సభ్యులు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి, బిక్కనూర్ గ్రామాలలో కేంద్ర జనశక్తి అభియాన్ బృంద సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రం శివారులోని సిద్ధి రామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న ప్రసిద్ధ పురాతన కోనేరును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కట్టడాలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు రజ్వి, సి బి సింగ్, అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎంపీడీవో అనంతరావు, పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఉప సర్పంచ్ బోద నరేష్, కేంద్ర సంఘ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి కార్యక్రమాలు

**బాన్సువాడ రురల్.నవంబర్ 28 ప్రభాతవార్త**

బాగడ గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి కార్యక్రమాల్లో సోమవారం మాలాద్రి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం బిజెపి రాష్ట్ర అధిష్టానం సూచన మేరకు బాన్సువాడ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ మల్లాద్రి రెడ్డి హనుమాజీపేట్ గ్రామం పర్యటించడం జరిగింది ..బిజెపి పార్టీలో కొంతమంది కార్యకర్తలు స్థానిక లో ఉన్న ప్రజల బాధలు కష్టాల గురించి ప్రజలు వివరిస్తే తెలుసుకోవడం జరిగింది .నిజమైన పేదలకు న్యాయం జరగట్లేదని అర్హులకు ప్రభుత్వ పథకాలు అందట్లేదని నిజమైన పేదలకు న్యాయం జరగట్లేదని నేరుగా ప్రజల్ని కలుసుకొని తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు అన్ని బిజెపి పార్టీ మండలాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**బిక్కనూరు, ప్రభాతవార్త**

మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన తొగరి నర్సింలు ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 32 వేల రూపాయల చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, నాయకులు జీవన్ రెడ్డి, దేవయ్య, మురళి, బైండ్ల భూపతి, ఆకుతోట రాములు, మోతే మల్లారెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ సమీక్ష చేపట్టిన నోడల్ అధికారి

**బోధన్, నవంబర్28 ప్రభాతవార్త :**

బోధన్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులతో బోధన్ మండల నోడల్ అధికారి నాగయ్య సోమవారం ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం మీద బోధన్ డిప్యూటీ డీఈఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి నాగయ్య మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సోఫనాలు సాధించుటకు అవగాహన చేపడుతున్నామన్నారు. మండల విద్యాధికారి నాగ్ నాథ్ మాట్లాడుతూ ప్రతి తరగతిలో విద్యార్థుల పూర్వ జ్ఞాన పరిశీలన చేసిన అనంతరం విద్యార్థులకు అభ్యాసన ఫలితాలు సాధించే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆంగ్లం, తెలుగు, ఉర్దూ భాషలలోని ఉపాధ్యాయ సోఫానాల పైన ఆర్పీలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.